**శక్తి మాసము** **22.06.2017**

# ఇముడ్చుకునే శక్తి

**1. స్వమానము –** నేను పూర్వజుడిని... ఆధారమూర్తిని మరియు ఉద్ధారమూర్తిని... మాస్టర్ సాగరుడిని...

– 'ఎవరిలో అయితే ఇముడ్చుకునే శక్తి ఉంటుందో వారు శుభ భావన, కళ్యాణ భావనను ఉంచుకుంటారు. కనుక దాతలుగా అవ్వండి, ఇముడ్చుకునే శక్తిలో సాగర సమానంగా అవ్వండి.' **– శివ భగవానువాచ**

**2. యోగాభ్యాసము**

1. నేను పూర్వజుడిని... ఆధారమూర్తిని మరియు ఉద్ధారమూర్తిని... మాస్టర్ సాగరుడిని... ఈ స్వమానాన్ని రోజంతటిలో కనీసం 10 సార్లు లోతుగా అభ్యాసము/అనుభవము చేద్దాం...
2. 'విన్న తర్వాత, ప్రతి విషయాన్ని ఇముడ్చుకోవడం ద్వారా సమానంగా అవుతారు' – కలియుగంలో నలువైపుల నెగిటివ్ విషయాలు, విపత్తులు తాండవిస్తున్నాయి... అవి నా వైపు కూడా ఎదో ఒక రూపంలో వచ్చే అవకాశం ఉంది... నేను సాక్షిగా ఉండి, బాబా యొక్క శక్తిశాలి తోడును అనుభవం చేసుకుంటూ వాటిని సాగరంవలె నాలో ఇముడ్చుకుంటున్నాను అనగా విజయిగా అవుతూ ఉన్నాను...
3. ఇముడ్చుకోవడము అనగా సంకల్ప రూపంలో కూడా ఎవరి వ్యక్త మాటలు మరియు భావముల అంశమాత్రము కూడా లోపలకు వెళ్ళకుండా ఉండటము' – ఒక్క సెకండులో అవగుణాన్ని గుణంలోకి, నష్టాన్ని లాభంలోకి, నిందను స్తుతిలోకి మరియు అకళ్యాణాన్ని కళ్యాణ భావనలోకి పరివర్తన చేసే అభ్యాసం చెయ్యండి.

**3. ధారణ – శుభ చింతకులు**

– శుభ చింతక ఆత్మలు అన్ని విషయాలను సహజంగానే ఇముడ్చుకుంటారు.

– శుభ చింతక ఆత్మలు ఇతరుల వ్యర్థ చింతన మరియు చింతలను సమాప్తం చేసేస్తారు.

**4. చింతన –**

– ఈ ఈశ్వరీయ జీవితంలో ఇముడ్చుకునే శక్తి యొక్క మహత్వము, ఆవశ్యకత ఏమిటి?

– నా జీవితంలో ఈ శక్తి లేకపోవడం వలన ఎటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి?

– ఏ ఏ అభ్యాసాలు ఈ శక్తిని పెంచేందుకు సహాయం చేస్తాయి?

– సంబంధిత శక్తుల గురించి బాప్‌దాదా ఉచ్ఛరించిన మహావాక్యాలు ఏమిటి?

**5. స్వరాజ్యాధికారుల కొరకు –** ప్రియమైన స్వరాజ్యాధికారుల్లారా! పరమ శిక్షకుడు మనకు తమ సమానంగా అయ్యేందుకు చాలా సహజమైన ఉపాయాన్ని ఇచ్చారు – ఎవరైతే ప్రతి విషయాన్ని ఇముడ్చుకుంటారో వారు సమానంగా అవుతారు. అనంతమైన దయాహృదయుడైన బాబా మన అపకారాలు, పొరపాట్లు, లోటుపాట్లు, అలక్ష్యాలు... అన్నింటినీ ప్రేమతో ఇముడ్చుకుంటారు, అలాగే మనం కూడా డ్రామాలోని ప్రతి దృశ్యాన్ని, పాత్రను, పేపర్‌ను, పరిస్థితులు మొదలైనవాటిని దయాహృదయంతో పూర్వజ ఆత్మగా అయ్యి ఇముడ్చుకుందాము. ఈ శక్తిని ధారణ చేసుకోవడం వలన మనం లోకప్రియులుగా, ప్రభుప్రియులుగా అవ్వడంతోపాటు బాబా సమానంగా కూడా అవ్వగలము.